# గజగామిని

## సత్యం మందపాటి

(ఎం.ఎఫ్.హుస్సేన్ 'గజగామిని' సినిమా చూశాక ఈ కథ వ్రాయాలనిపించింది. కొన్ని ప్రముఖ పాత్రలను కథలోకి తీసుకురావటం తప్ప ఆ సినిమాకీ ఈ కథకీ వేరే ఏమీ సంబంధంలేదు. కాకపోతే ఆ సినిమాలో చూపించినట్లు, కొన్ని నిజాల్ని ఆబ్‌స్ట్రాక్ట్‌గా చెబితే ఎలావుంటుంది అన్న ఉద్దేశ్యంతో ఈ కథని కేవలం కొంత సరదాగానూ, కొంచెం బాధతోనూ, ఊహాపరంగా వ్రాసిందే)

★★★

చిత్తుకాగితాల మీద చిత్తుగా చిత్రించిన అక్షరాలు చిత్రంగా కనిపిస్తున్నాయి.

ఒకటి.. వంద.. వెయ్యి.. లక్ష.. కోటి... తర్వాత కోట్లు.. మరిన్ని కోట్లు...

ఈలోగా బ్లాక్ అండ్ వైట్‌లో ఒకమ్మాయి వీపు. చాల సన్నగా, నున్నగా, నగ్నంగా అందంగా వుంది.

''సిగ్గేస్తుందా.. సిగ్గేస్తుందా..'' అన్న ఏనాటిదో ఆ పాత తెలుగు సినిమా పాటకు స్టెప్పులు.. స్టెప్పులు వేస్తున్నది. కానీ ఆమె ఎవరో తెలియటంలేదు. అసలు వెనక్కి తిరిగితే కదా ముఖం చూడటానికి. ముఖం చూపించటానికి సిగ్గేస్తున్నదేమో, ఆమె ఒక గోడవేపు తిరిగి వీపు చూపిస్తూ డాన్స్ చేస్తున్నది. అక్కడా ఇక్కడా రెండు మూడు గుడ్డపీలికలు తప్ప ఆమె వీపంతా తెల్లగా నగ్నంగా మెరుస్తున్నది. ఆమె నడక అందంగా ఏనుగు నడిచినట్లువుంది.

సైకిల్ నడిపించుకుంటూ నెమ్మదిగా వచ్చాడు ఆయన అక్కడికి. మూసివున్న గుప్పిట, చూపుడు-మధ్య వేళ్ళ నడుమ ఒక సిగరెట్టు ఎర్ర బావుటాలా కాలుతున్నది. వచ్చి పక్కనే నుంచుని, ఆ గజగామిని నృత్యాన్ని చూస్తూ నుంచున్నాడు.

ఈలోగా ఒక పెద్దమూట బ్లాక్ అండ్ వైట్‌లో, ఆకాశంలోనించి నెమ్మదిగా స్లోమోషన్‌లో క్రింద పడుతున్నది. ఆ అమ్మాయి వయ్యారపు సొగసుల అందాలను క్రింద పడుతున్న ఆ మూట కనపడకుండా దాచేస్తున్నది.

ఆ మూట క్రిందపడగానే ఒక్కసారిగా వాతావరణం పంచరంగుల్లోకి మారిపోయింది.

ఆ పంచరంగుల మూటలో నించి పచ్చనోట్లు, బంగారు నాణేలూ, వెండి పళ్ళాలు ఎగిరి బయటపడ్డాయి. ఆ వెండి పళ్ళాల మీద పెళ్ళి పత్రికలు ముద్రించి వున్నాయి కూడాను.

ఆమె అవన్నీ గబగబా ఆబగా ఏరుకుని మూట కట్టింది. మూట పక్కన పెట్టి, మళ్ళీ నృత్యం చేయటం మొదలుపెట్టింది. అయినా ముఖం మాత్రం చూపించటంలేదు. ఆశ్చర్యమేమిటంటే ఇప్పుడు ఆమె నడుము సన్నగా లేదు. నడుమే కాదు శరీరంలోని ఏ భాగమూ సన్నగాలేదు. ఆమె లావుగా వుంది. బాగా లావుగా వుంది. ఆమె వెడల్పు కొన్ని గజాలు వుంది ఏనుగులాగా. భారంగా బరువుగా అడుగులు వేస్తూ డాన్స్ చేస్తున్నది. మొదట్లో కొన్ని స్టెప్పులు బ్లాక్ అండ్ వైట్లో సన్నటి పాదాలతోనూ, తర్వాత కలర్‌లో ఏనుగు పాదాలతోనూ సింబాలిక్‌గా కనిపిస్తున్నాయి.

అప్పుడే లాంగ్‌షాట్‌లో నించి దగ్గరకు వచ్చాడు ఆయన. మంచి ఒడ్డూ పొడుగుతో కాటికాపరిలా వున్నాడు. దగ్గరికి వచ్చాక కానీ తెలియలేదు. ఆయనే నట సార్వభౌమ, యశస్వి, స్వర్గీయ ఎస్వీరంగారావు అని. తెలుగు దేశంలో పుట్టినందుకు సాటి తెలుగు వాడు కనుక ఆయన్నీ ఆయన పేరునీ మన గోడలు దాటకుండా భద్రంగా దాచుకుని ఎంతో జాగ్రత్తపడ్డామే, ఆయనే ఈయన. అదే ఇంకో రాష్ట్రంలోనో ఇంకో దేశంలోనో ఎక్కడయినా పుట్టివుంటే ఒకటో పదో ఆస్కారులు సంపాదించుకుని ప్రపంచ ప్రఖ్యాత నటుడమే ఆస్కారం వుండేదాయనకి. అంత గొప్పనటుడు మరి, ఇక్కడిలా కాటికాపరిలా వున్నాడేమిటి?

సైకిల్ మీద వచ్చి, అక్కడే నుంచుని చూస్తున్న కవి గారితో అన్నాడు ఎస్వీరంగారావ్. ''ఓహో గురువు గారా! మహాకవులు శ్రీశ్రీగారికి నమోన్నమః! మీ అనుమానమేమిటో అర్థమయింది. నేను ఇక్కడెం... ననే కదా మీ అనుమానం. కళ్ళుమూసుకోండి ... అర్థమవుతుంది. నేను సత్యహరిశ్చంద్ర సినిమా... కాటికాపరిలా ఎంతో బాగా నటించానని, నన్ను ... న్నించి పిలిపించి నాకీ టెంపరరీ ఉద్యోగాన్నీ, తా... వుల్నీ ఇచ్చాడు చిత్రగుప్తుడు!'' అన్నాడు నవ్వు... ఎస్వీరంగారావ్.

చేతిలోని అగ్నిహోత్రాన్ని గుండెలనిండా పీల్చి, రుద్రాలిక నయనజ్వాలికలా పొగ వదులుతూ, ఒక్క సారి పొగ గొట్టపు భూంకార ధ్వని చేసి ''ఏవిటో నయ్యా రంగారావ్వూ. నువ్వు సెలవంటూ ఆ లోకాన్ని వదిలి తల వంచుకు వెళ్ళిపోయాక మళ్ళీ ఇప్పుడే కనపడటం. అయినా నీ ప్రాభవం మమ్మల్ని వదలలేదు. తీరా రెక్కలు విప్పిన రివల్యూషన్‌లా నువ్విన్నాళ్ళకి కనపడితే, స్వర్గం అంటున్నావ్, చిత్రగుప్తుడంటున్నావ్, నేను నమ్మని కథలు చెబుతున్నావ్! ఏవేవో సినిమా కబుర్లు చెబుతున్నావ్! అంతా గందరగోళంగావుంది నాకు. అసలిదే ఊరు? ఇంతకీ ఎక్కడున్నాం మనం?'' అన్నాడు శ్రీశ్రీ ఏమీ అర్థంకాక.

ఒక దుర్యోధనవ్వు నవ్వి, ఇలా అన్నాడు రంగరావ్. ''మిమ్మల్ని కలిసిన ఈ శుభసందర్భంలో ఒక చక్కటి పద్యం పాడాలనివుంది. కానీ చచ్చి స్వర్గాన వున్నాడు ఆ పుణ్యాత్ముడు మాధవపెద్ది నేపథ్య సత్యం. మరణానికి ప్రాణం పోస్తాం, స్వర్గానికి నిచ్చెన వేస్తాం అని మీరే కదండీ అన్నారు.''

''ఎక్కడ ఉన్నామో, ఎక్కడకు పోతామో తెలియని ఆవేశంతో వున్న నన్నింకా ఇబ్బంది పెట్టక అసలు సంగతి చెప్పు. ఇదే ప్రపంచం?'' సూటిగా అడిగాడు శ్రీశ్రీ.

మళ్ళీ నవ్వాడు రంగారావ్. ''ఆగ్రహించకండి కవి గారూ. ఇది మరో ప్రపంచం. ఆ భూమికీ, పైన స్వర్గానికీ, క్రింద నరకానికీ ఎంతో దూరంగా వున్న మరో ప్రపంచం.''

''మరి ఈ మరో ప్రపంచపు జలపాతాల హృదంత గర్జనలేవీ? వర్షుకాభ్రముల ప్రళయ ఘోషలేవీ? కణ కణ మండే త్రేతాగ్నులేవీ? ఈ మరో ప్రపంచపు కంచు నగారా విరామ మెరుగక మోగదేమిటి? ఏవీ ఆ అగ్ని కిరీటపు ధగధగలు, ఎర్ర బావుటా నిగనిగలు, హోమ జ్వాలల భుగభుగలు..'' అడిగాడు శ్రీశ్రీ ఆవేశపు సెగలూ, సిగరెట్టు పొగలూ గుప్పుమని వదులుతూ.

రంగారావు గుంభనంగా నవ్వి, ''అవన్నీ ఆ రోజుల్లో సారూ! ఇప్పుడవన్నీ పోయాయి. అలా చూడండి ఆ గజగామిని పిటపిటలూ! సుందర మొదనష్టపు పాటల పెటపెటలు! ఇది యోగ్యతా పత్రం పొందిన ఆ మరోప్రపంచం కాదు. యోగ్యతలేని ప్రపంచం ఇలా చూడండి ఆ గోడని'' అని ఎదురుగా వున్న గోడను చూపించాడు.

పెద్దగోడ. మూడు రంగుల్లో వుంది. పైన కాషాయం రంగులాటి ఎరుపు. మధ్యన తెలుపు. దాని క్రింద బాగా ముద్దగా పులిమేసిన ఆకుపచ్చ. ఆకుపచ్చ

రంగు ఎంత ముద్దగా వుందంటే. చటుక్కున చూస్తే నల్లగా కనిపిస్తుంది. ఆ మూడు రంగుల గోడల్లోనూ, పెద్ద పెద్ద అలమరలు వున్నాయి.

"ఇదిగో మాకొరా తాళం చెవులు. ఈ అలమరల సొరుగుల్నిటికీ తాళం చెవులు నా దగ్గర వున్నాయి. ముందిలా ఈ ఆకుపచ్చ అలమరలు చూడండి" అన్నాడు.

"అవి నాకు ఆకుపచ్చరంగులో కనబడటంలేదు. రంగులేదేమో రాత్రి బొగ్గులా నల్లగా వున్నాయి" అన్నాడు శ్రీశ్రీ ఏమాత్రం మొహమాటం లేకుండా.

వీరంగారావు ఓ క్రీమ్‌మార్చుహాసం చేసి ఇలా అన్నాడు "అవి మొదట్లో ఆకుపచ్చ రంగులోనే వుండేవి. వాటిని పట్టి తెచ్చి నాకు దాచి పెట్టమంటుంటే. గోడ లోని ఆ డాబుమంతా నల్లగా మారిపో యింది. అయినా ఆ పచ్చని పసుపు పూర్తిగా మాసిపోలేదు సుమా!'' అని అక్కడికి వెళ్ళి, ఒక పెద్ద సొరుగుతాళం తీసి సొరుగులాగి చూపించాడు. దాన్నిండా నోట్లకట్టలు. రూపాయినోట్లు. డాలర్ల బిల్లులు. స్విస్ ఫ్రాంకులు. బ్రిటిష్ పౌండ్లు.

అప్పుడే వచ్చారు ముగ్గురు వ్యక్తులు.

వాళ్ళల్లో ఒకతను అన్నాడు– ''ఇది మా పిడబ్ల్యుడి ఛీఫ్ ఇంజనీర్‌గారిది. ఆయన నెమ్మదిగా ఇంకా కొన్ని మూటలు కూడగట్టుకుని వస్తారట. నేను వస్తుంటే నాతో పంపించాడివి ఎడ్వాన్స్‌గా. ఇది మా బామ్మరిదిది. బొంబాయి కష్టమ్స్ ఆఫీసులో పనిచేస్తున్న రోజుల్లోని వాడి కష్టార్జితం. దాంట్లో అమెరికన్ డాలర్లూ, బ్రిటిష్ పౌండ్లూ కూడా వుండాలి చూడండి. ఇక నా సంగతి. నేను బతికున్న రోజుల్లో రిజిస్ట్రార్ ఆఫీసులో సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేసేవాడిని. ఇదిగో నా మూట'' అని మూడు పెద్ద మూటలు చూపించాడు.





## మోయడానికి

''వెంకటప్పా! ఈ ఏరియాలో నీకు తెలిసిన గాడిదలమ్మేవారెవరైనా వున్నారా?'' అన్నాడు ఆఫీసరు అటెండరుతో.

''ఎందుకుసార్'' అన్నాడు అటెండరు అయోమయంగా.

''ఎందుకేమిటోయ్ మా అబ్బాయి యల్.కె.జీ పుస్తకాలు మోయడానికి ఒక గాడిద కొందామనీ'' అన్నాడు ఆఫీసరు.

**- కలవకుంట్ల గురునాథపిళ్ళై** (మదనపల్లి)

## ప్రిస్క్రిప్షన్

''డాక్టర్ మీరిచ్చిన ప్రిస్క్రిప్షన్ పోయింది'' కంగారుగా చెప్పాడు పేషెంట్.

''ప్రిస్క్రిప్షనేనా జబ్బు పోయిందేమోనని నేను కంగారుపడ్డాకదయ్యా.'' అన్నాడు డాక్టర్.

**- కలపర్తి సత్యం** (ఏలూరు)

## ఆరంభం

''ఆఖరి కోర్కెగా ఏదైనా ఉంటే చెప్పు'' అడిగాడు జైలర్ మరణశిక్ష పడిన ఖైదీని ఉద్దేశించి.


''అంతం కాదిది ఆరంభం అనే ఆ ఒక్క డైలీ సీరియల్‌ని పూర్తిగా అయిపోయేంతవరకు చూడనివ్వండి సార్!'' చెప్పాడు ఖైదీ.

## గొడవ

''మా ఆవిడకు నాకు మధ్య గొడవ జరిగిందని నీకెలా తెలిసింది.'' ఆశ్చర్యంగా అడిగాడు అప్పారావు.

''అబ్బో.. అదో బ్రహ్మవిద్యా! నీ క్యారేజీలోనున్న ఆవకాయుని చూస్తేనే తెలుస్తుందిలే'' చెప్పాడు సుబ్బారావు.

**- బొజ్జ ధనుంజయ్** (ఆరపేట)




రెండవ అతను ''నేను ఆ ఇంజనీర్‌గారి హయాంలోనే బ్రిడ్జీలు కట్టిన కంట్రాక్టర్ని.

ఒకరోజు నేను కట్టిన బ్రిడ్జ్ మీదే వెడుతుంటే గాలికి ఆ బ్రిడ్జ్ కూలిపోయి, నన్ను నా మారుతిలో నించి విసిరేసి ఇక్కడికి పంపించింది. ఇవిగో నా బాక్సులు'' అన్నాడు.

ఆ మాటలు వింటూ కత్తుల రత్తయ్యలాగా గంభీరంగా నిలుచున్న రంగారావ్‌ని చూస్తు, గూండాలా వున్న మూడో అతను అన్నాడు ''నేను సంపబోయిన ఆ దొంగనాయాలు నన్నెనకనించీ కొట్టిండు కానీ, ఆడే ఎదురుగా వచ్చుంటే నేనీ రోజు బతికుండేవాడ్ని, రాజకీయాల్లో చేరిపోయి పెజాసేవ సేస్తుండే ఆడ్ని. ఇయిగో నా సోనాలీ బిందెలు.''

రంగారావ్ రెండు కళ్ళూ మూసుకుని ''మాతా! నన్ను క్షమించు. వీళ్ళ దగ్గర లంచాలు తీసుకుని, దేవేంద్రుడు చేస్తున్న అనాచారమిది. నా ఉద్యోగ ధర్మం నేను నెరవేర్చక తప్పదు'' అని మనసులో అనుకుని, వాళ్ళవేపు చూడకుండా ''అవిగో! ఆ ఆకుపచ్చ అలమార్లన్నీ మీలాటివారి కోసం రిజర్వ్ చేసినవే. వాటిలో మీ డబ్బు.. అదే మీరు తెచ్చిన డబ్బు... డిపాజిట్ చేసి తాళం వేసుకోండి. నా దగ్గర డూప్లికేట్‌లు వున్నాయి. ఇక్కడ లెఖ్ఖలూ పత్రాలూ ఏమీ వుండవు. అంతా నమ్మకం మీదే జరుగుతుంది'' అన్నాడు.

వాళ్ళు ముగ్గురూ తెచ్చిన నల్లడబ్బు, మూడు ఆకుపచ్చని అలమరలలో పెట్టగానే, అవి నల్లగా మారిపోయాయి. వాటికి తాళంవేసి వాళ్ళ నరకంవేపు వాళ్ళు వెళ్ళిపోయారు.

చటుక్కున ఆ ఫ్రేమ్‌లోకి హఠాత్తుగా చొచ్చుకువచ్చాడు పాత సినిమా నటుడు రాజబాబు. అతను బాపుగారి అందాలరాముడు సినిమాలో ముళ్ళపూడి వెంకటరమణగారి అప్పుల అప్పారావ్ వేషంలో వున్నాడు.

రంగారావ్‌తో అన్నాడు ''పోదురూ బడాయి! ఎక్కడయినా చచ్చిపోయినవాళ్ళు పోతూ పోతూ సామాన్లు మోసుకొస్తారా ఏమిటీ! ఈమాట మీరొఖ్ఖళ్ళే అంటున్నారు. మన వేదాలూ, తీతా.. సారీ తీతా కాదు.. గీతా కూడా, మనం శరీరంతోపాటూ అప్పుచేసినవే కాకుండా, స్వంత చొక్కా లాగులతో సహా అన్నీ అక్కడే వదిలేసి, ఇక్కడికి మన ఆత్మని ఒక్కదాన్నే తీసుకువస్తామని చెప్పటం లేదూ'' అన్నాడు.

''అవన్నీ కథలూ కాకరకాయలూరా డింభకా! అదే నిజమయితే ఆ భూమ్మీద పుట్టిన మనుషులు చచ్చేదాకా [illegible] దొంగతనాలూ, అన్యాయాలూ, హత్యలూ [illegible]మెందుకూ, అంతంత సొమ్ములు మూటలు [illegible]పటం ఎందుకూ. స్వంత అన్నదమ్ములు, అ[illegible]ల్లెళ్ళు, తండ్రీకొడుకులు, ఆఖరికి భార్యాభర్తలు కూడా మారణహోమాలు చేసుకోటమెందుకు? అన్యోన్యంగా సంసారం చేసుకోబోతున్న కోడళ్ళను భార్యలనూ తెచ్చిన కట్నం డబ్బు చాలలేదని [illegible]యుటమెందుకూ? వాళ్ళందరికీ తెలుసు ఆ మూటల్ని చనిపోయాక తమతోనే తీసుకువెళ్ళొచ్చనీ, ఓవర్ లగేజికి లిమిట్ కూడా ఏమీ లేదనీ...''

''అవును గురూ! అదీ పాయింటే! ఆ మాట ముందే చెబితే మరిన్ని అప్పులు చేసి, నేనూ ఒక భోషాణపుడు ఫైవులు తెచ్చేవాడ్ని కదా'' తనకి అన్యాయం జరిగిపోయిందని కుసింత బాధపడ్డాడు అప్పారావ్.

''ఎవరికి ఎంత ఋణమో అంతే దక్కుతుందిరా లంబూ! నీకు అంబ పలకలేదు. ఏం చేస్తావ్!'' అన్నాడు రంగారావ్ ఓదార్పుగా.

పక్కనేవున్న శ్రీశ్రీని చూసి పలకరింపుగా ''నమస్కారం అన్నగారూ. మీరూ ఇక్కడే వున్నారా?'' అన్నాడు రాజబాబు.

శ్రీశ్రీ నవ్వి ''అవును తమ్ముడూ. ఏమిటి నీ ముఖంలో ప్రశ్నార్థకాలు జగన్నాథ రథచక్రాల్లా తిరుగుతున్నాయ్'' అన్నాడు.

''ఈ ఆకుపచ్చ.. అదే నల్ల సొరుగుల్లో నల్లడబ్బు వుందన్నారు! మరీ తెల్ల సొరుగుల్లో ఏముంది?'' అడిగాడు రాజబాబు.

''ఈ తెల్ల సొరుగులనిండా ఇండియన్ రూపాయలే కాదు, అమెరికన్ డాలర్లూ, స్విస్ ఫ్రాంక్‌లూ, స్వీడిష్ క్రోనాలూ, ఫ్రెంచ్ ఫ్రాంక్‌లూ.. ఒకటి కాదు. అన్ని రకాల కరెన్సీలూ వున్నాయి. యాభై నాలుగేళ్ళ కష్టార్జితం మరి..'' అన్నాడు రంగారావ్.

రాజబాబు కాస్త తలవంచి, పళ్ళన్నీ కనపడేలా నవ్వుతూ ''యాభై నాలుగేళ్ళ కష్టార్జితం! ఆహా! ఓహో! అదా సంగతీ.. అర్థమయిందిలేవో'' అన్నాడు.

''ఒక పెద్దమనిషి చచ్చిపోయి, తను అక్రమంగా సంపాదించినదంతా మూట కట్టుకుని ఇక్కడికి తీసుకొచ్చాడు. వీటిల్లో సగం చందాలు ఒక్కనవాబ్ బజార్‌లోనే సంపాదించాడని అంటుంటారు కొంతమంది కిట్టనివాళ్ళు. కిట్టనివాళ్ళంటే ఆ డబ్బుల్లో వాళ్ళ వంతు కిట్టని వాళ్ళు కాదు. ఆయనంటే కిట్టని వాళ్ళు. ఇంతకీ మా మాయాబజార్‌కన్నా మాయగా వుంది ఆ నవాబ్ బజార్'' అని చిన్నగా నవ్వాడు ఎస్వీ రంగారావ్.

''అయ్యో! అమ్మా! మీరు మరీనూ! అమెరికాలోనూ, స్విట్జర్లాండ్‌లోనూ, స్వీడన్‌లోనూ, ఫ్రాన్స్‌లోనూ ఆ నవాబ్ బజార్లు వుంటాయా ఏమిటీ..'' అన్నాడు రాజబాబు తన ధోరణిలో.

ఘటోత్కచుడిలా గరగరా చూశాడు రంగారావ్ అతన్ని. ''లెస్సగా పలకరా డింభకా! రకరకాల పార్టీల నాయకులు, రకరకాల టిక్కులతో, టెక్నిక్కులతో సంపాదించిన డబ్బది. రకరకాల దేశాల కరెన్సీలో వుండదా మరి!'' అన్నాడు కొంచెం గట్టిగానే.

రాజబాబు కొంటెగా చూసి ''మరీ అలా కోప్పడకు గురూ. అసలే చితకవాడ్ని'' అన్నాడు.

శ్రీశ్రీ అన్నాడు ''ఏమిటో అంతా గందరగోళంగా వుంది. పదండి ముందుకు. పదండి పోదాం. పోతూ మాట్లాడుకుందాం!'' అన్నాడు. తను ముందుగా ముందుకి నడుస్తూ.

గజగామిని తన భారీ శరీరంతో ఇక డాన్స్ చేయలేక అక్కడే వున్న రాళ్ళ మీద చతికిలబడింది. కూర్చుని కూడా- ఊరికే కూర్చుంటే వెండా, బంగారమూ అనీ- అక్కడ రత్నాలేమైనా వున్నాయేమో దోచుకుందామనీ, దాచుకుందామనీ, ఆ రాళ్ళల్లో చేతులు పెట్టి వెతుకుతున్నది.

''అదేంటి గురూ! ఆవిడకి మరీ అంత కక్కుర్తి. హాయిగా అడవిలో మీసాల వీరాస్వామి దగ్గర అప్పు చేసి బతకొచ్చుకదా! అసలే ఆ రాళ్ళల్లో పెద్ద పెద్ద తేళ్ళూ, మండ్రగబ్బలూనూ..'' అన్నాడు రాజబాబు స్వగతంలో.

గజగామిని చటుక్కున చేయి బయటకు తీసుకుని. ఒక్క క్షణం ఆగి అక్కడలాటివేమీ లేవని నిర్ధారణ చేసుకుని. మళ్ళీ ఆరాళ్ళల్లో రత్నాలూ, ఆ మట్టిలో మాణిక్యాలూ వెతకటం మొదలుపెట్టింది.

శ్రీశ్రీతో అన్నాడు రాజబాబు. ''కొంతమందికి మనమేం చెప్పలేం అన్నయ్యగారూ. రక్తం తాగిన పెద్దపులులనుకోండి. ఒక్కసారి ఆ రుచి చూస్తే ఇంక వదలరు.''

''పోనీరా డింగరీ! వాళ్ళ పాపం వాళ్ళనే తినేస్తుంది'' అన్నాడు ఎస్వీ రంగారావ్ కాషాయం రంగు అలమరలను చూస్తూ ఆ గోడ దగ్గర తారాడుతున్న కుక్కని చూసి.

''అదేంటి గురూ! కుక్కలకి కూడా డబ్బు దోపిడీ అలమరలు ఇచ్చారా?'' అడిగాడు రాజబాబు ఆశ్చర్యపోతూ.

''అది మామూలు కుక్క కాదురా జంబూ! కుక్క చావు చచ్చిన కుక్క!'' అన్నాడు సావిత్రి వేషంలో వున్న ఘటోత్కచుడిలా.

రాజబాబు హీ.. హీ.. అని అన్ని పళ్ళూ ఒకేసారి ఇకిలించి ''బలే జోకు వేశారు సార్ మీరు.. ఒక ఫైవ్.. అదే ఒక ఫైవ్ చిరునవ్వులు చిందించే జోకు వేశారు. కుక్కలు కుక్కచావు చావకుండా ఎలావుంటాయిష.''

శ్రీశ్రీ తన రెండు శ్రీలనీ రెంగు పెగ్గుల్లోనూ బిగించి, రెండు సిగరెట్లు ఒకేసారి వూది, ఎర్రగా నవ్వాడు.

రాజబాబు మాటలకు నవ్వి, అతనిది ప్రశ్నార్ధకం కాదు కనుక తను కూడా జవాబు వ్యర్ధం చేయకుండా ఎస్వీ రంగారావ్ ''కుక్కపిల్ల మీదా, అగ్గిపుల్ల మీదా కవితలు వ్రాయొచ్చన్నారు కానీ, మీరెప్పుడూ రాసినట్టులేదు గురువుగారూ!'' అన్నాడు.

అయినా డైలాగ్ చెబుతున్నప్పుడే ఆ కుక్క అక్కడే వున్న ఒక నిచ్చెన ఎక్కి, కాషాయరంగులాంటి ఎర్రటి సొరుగునీ, దానికిందనేవున్న తెల్లటి సొరుగునీ తెరిచి, వాటిల్లోవున్న సంపదనీ, ఆభరణాల్నీ ఒకసారి తన కుక్కమూతితో వాసన చూసుకుని మళ్ళీ భద్రంగా తాళం వేసుకుని, వెనక్కి తిరిగి వెళ్ళిపోయింది.

''ఇది చూడండి. ఇవి ఇక్కడినించీ భూలోకానికి డైలీ సప్లయ్'' అని ఎస్వీ రంగారావ్ కొన్ని కాషాయం రంగు సొరుగులు తెరిచాడు. ఒకదాంట్లో మేడ్ ఇన్ శ్రీలంక శివలింగాలు, ఇంకోదాంట్లో మేడ్ ఇన్ జపాన్ సీకో వాచీలు, ఇంకోదాంట్లో మేడ్ ఇన్ ఇండియా విభూది వున్నాయి.

''ఒకాయన తన తొంబై తొమ్మిది రోల్స్ రాయిస్ కార్లనూ వీటిల్లో పెడతానంటాడు, ఈ సొరుగుల్లో పట్టవయ్యా మగడా అంటే వినకుండా. చివరికి అమెరికాలోని డల్లాస్‌లో ఒక కార్ డీలర్‌కి ఆ కార్లన్నీ అమ్మేసి డాలర్లు తెచ్చాడనుకోండి!'' అన్నాడు రంగారావ్ నరకాసురుడిలా పగలబడి నవ్వుతూ.

అది విని, ఆ భాగోతమంతా చూసి, రాజబాబు నోరు తెరిచాడు.

శ్రీశ్రీ ముక్కు మీద వేలేసుకుని ''నేను కొంత అనుకున్నాను కానీ, ఇంత అనుకోలేదు'' అన్నాడు మరో మహాప్రస్థానం మనసులో మెదులుతుంటే.

యశస్వి రంగారావ్ దీర్ఘంగా నిట్టూర్చి ''నేనిక ఈ ఉద్యోగం చేయలేనని చెప్పేశాను... ఈ మరో ప్రపంచంకన్నా అక్కడ స్వర్గంలోనే బాగుంది. రేలంగి, రమణారెడ్డి, సూర్యకాంతాలతో రోజూ పేకాటన్నా ఆడుకోవచ్చు'' అన్నాడు.

గజగామిని పొట్ట ఇంకా లావయిపోవటంతో అక్కడే కూలబడింది నీరసంగా.

''ఈ గజగామిని ఒక మనిషి కాదు. ఒక వ్యవస్థ. కుళ్ళిపోయిన ఒక రాజకీయ, సాంఘిక వ్యవస్థ. నెమ్మదిగా అలానడుస్తూనే వుంటుంది. దారిలో ఎదురుపడిన అమాయకులని కూడా లోపలికి లాగేస్తూ వుంటుంది. నానా గడ్డీ కరుస్తూనే వుంటుంది. కడుపు ఇంకా ఉబ్బినా నెమ్మదిగా అలా నడుస్తూనే వుంటుంది. దానికి కారణం ఈ గజగామినిని అణిచిపెట్టే గట్టి మావటివాళ్ళు లేకపోవటం. కొంత మంది వున్నా మన కెందుకులే అని ముందుకు రాకపోవటం!'' అన్నాడు శ్రీశ్రీ బాధా తప్త హృదయంతో.

★

## బంగారు బుద్ధవిగ్రహం

థాయ్‌లాండ్ (ఆసియా) ముఖ్యపట్టణం అయిన బాంకాక్‌లోని 'ముగ్గురు స్నేహితుల దేవాలయం'లో వున్న 15వ శతాబ్దపు బంగారు బుద్ధ విగ్రహం అతి పవిత్రమైనది, ఎంతో విలువైనదిగా ఆ దేశస్థులు భావిస్తారు. పది అడుగుల ఎత్తు వున్న ఈ విగ్రహం ఆరు టన్నులు తూగుతుంది. కేవలం బంగారం విలువే 96 మిలియన్ డాలర్లు వుంటుంది.

## 'మిక్స్‌డ్ పానీయం'

ఒకప్పుడు, ఒక హోటల్ అధికారి 'వెరోనా'లో వివిధ ఫ్రూట్ జ్యూస్‌లతో, వైన్-వోడ్కాలతో రెండువేల లీటర్ల మిక్స్‌డ్ పానీయం తయారు చేసాడు. దీన్ని ఒక మోటార్ పడవ ప్రొపెల్లర్‌తో కలపలసి వచ్చింది. ఇదే ప్రపంచంలో అతి పెద్ద మిక్స్‌డ్ పానీయంగా నమోదైంది.

## సైంటిఫిక్ జర్నల్స్

19వ శతాబ్దం ప్రారంభంలో ప్రపంచంలో సైంటిఫిక్ జర్నల్స్, పీరియాడికల్స్ కేవలం వంద మాత్రమే వుండేవి. 1850 నాటికి ఇది వెయ్యికి పెరిగింది. 1900 నాటికి ఇది ఐదువేలకి చేరింది. నేడు ఈ సంఖ్య అతి తక్కువ అంచనా ప్రకారం అయినా సుమారు యాభైవేలకి పెరిగింది.

\- సింధు

## రికార్డు సృష్టించిన వెక్కిళ్ళు

లాస్‌ఏంజెలిస్ పట్టణంలోని ఒక వ్యక్తి 13 జూన్, 1948 నుంచి 1 జూన్, 1958 దాకా అనగా పదేళ్ల పాటు వెక్కిళ్లతో బాధపడ్డాడు. అతడు ఈ కాలంలో 16 లక్షలమార్లు వెక్కాడు. దాదాపు 60 వేలమంది దాని నివారణకి సలహాలు ఇచ్చారు.

\- రాపేటి

